# మూల్యాంకనం

1. ఏదైనా ఓ అంశానికి ఒక సంఖ్యాపరమైన విలువను ఆపాదించిన దానిని ఏమంటారు?

జ. మాపనం

2. మానపం ఓ అంశానికి ఉన్న పరిమాణ ప్రమాణాన్ని తెలిపితే మూల్యాంకనం?

జ. గుణాత్మకమైన విలువతో కూడిన నిర్ణయాత్మక తీర్పునిస్తుంది.

3. మాపని ఫలితాలకు విలువ కట్టడం అనేది దేనిగా చెప్పొచ్చు?

జ. మూల్యాంకనం

4. మూల్యాంకనం ఓ?

జ. అవిరళ ప్రక్రియ (నిరంతర)

5. విద్యా మూల్యాంకనం దేనికి ప్రాముఖ్యతనిస్తుంది?

జ. విద్యార్థి సమగ్రాభివృద్ధికి

6. ఉపాధ్యాయుడు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి పనిచేసే ఓ సహకార ప్రక్రియ?

జ. మూల్యాంకనం

7. విద్యా మూల్యాంకనం ఓ సమగ్ర భావన, విద్యా ప్రక్రియలో ఏవి సమగ్ర సంబంధాన్ని కలిగి ఉంటాయి?

జ. విద్యా లక్ష్యాలు, విషయం, అభ్యసనానుభవాలు, మూల్యాంకన పద్ధతులు

9. మూల్యాంకనా విధానంలోని సోపానాలు?

జ. 1) సాధారణ లక్ష్యాలను రూపొందించడం
2) నిర్దిష్ట స్పష్టీకరణలను రూపొందించడం
3) బోధనాశాంశాల ఎంపిక
4) అభ్యసనానుభవాలను కల్పించడం
5) మూల్యాంకనం
6) ఫలితాలను పరిపుష్టికి వినియోగించడం

10. మూల్యాంకనా విధానంలోని మొదటి స్థాయి?

జ. బోధనా లక్ష్యాలను రూపొందించుకోవడం

11. ఏ మూల్యాంకనా సోపానంలో విద్యార్థిలో ఆశించే ప్రవర్తనా మార్పును జ్ఞానం, అవగాహన వినియోగం నైపుణ్యం, అభిరుచి, వంటి పదాలతో సూచిస్తారు?

జ. లక్ష్యాలను రూపొందించడం

SAKSHI

12. ఏ స్థాయిలో లక్ష్యాలు, విషయం రెండూ ప్రతి విషయంలో ఉమ్మడిగా పరిగణనలోకి తీసుకుంటారు?

జ. బోధనాంశాల ఎంపిక

13. ఏ స్థాయిలో బోధనా పద్ధతుల వినియోగం, TLM, పాఠ్యపథక రచన, కృత్యాలుంటాయి?

జ. అభ్యసనానుభవాలను కల్పించడం

14. మూల్యాంకన ప్రక్రియను 4 రకాలుగా వర్గీకరించినవారు?

జ. పీడబ్ల్యూ ఎరేసియన్, జీపీ మాడస్

15. ఏదైనా ఓ బోధనాభ్యసనా ప్రక్రియ ప్రారంభానికి ముందు చేసే మూల్యాంకనం?

జ. స్థాన నిర్దేశిత/ స్థితి నిర్దేశిత మూల్యాంకనం

16. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవడానికి ఉపయోగించే మూల్యాంకనం?

జ. స్థితి నిర్దేశిత మూల్యాంకనం

17. విద్యార్థుల జ్ఞాన, నైపుణ్యాలను బేరీజువేసి వారి అవసరాలు, సామర్థ్యాలు అభిరుచి ఆధారంగా అభ్యసనానుభవాలను కల్పించడానికి సహాయపడే మూల్యాంకనం?

జ. స్థితి నిర్దేశిత మూల్యాంకనం

18. బోధనాభ్యసనా ప్రక్రియ జరుగుతున్నప్పుడు జరిపే మూల్యాంకనం?

జ. రూపణ మూల్యాంకనం/ ఫార్మేటివ్ మూల్యాంకనం

19. విద్యార్థి ప్రగతిని తెలుసుకొని విద్యార్థికి ఉపాధ్యాయుడికి నిరంతర పరిపుష్టిని అందించడానికి తోడ్పడే మూల్యాంకనం?

జ. రూపణ మూల్యాంకనం

20. విద్యార్థుల ప్రగతిలో వస్తున్న మార్పులను, అభ్యసనానుభవాల ప్రభావాన్ని సామర్థ్యాన్ని పరీక్షించి బోధనాభ్యసన అభివృద్ధికి తగిన సూచనలు, మార్పులు చేసే మూల్యాంకనం?

జ. రూపణ మూల్యాంకనం

21. ఏ మూల్యాంకనం ద్వారా సమస్యా సాధనకు కావలసిన సూచనలు అందిస్తారు?

జ. లోప నిర్ధారణ మూల్యాంకనం

22. విద్యార్థులకు అభ్యసనలో వచ్చే దోషాలు, లోపాలు ఎదురైనప్పుడు చేసే మూల్యాంకనం?

జ. లోప నిర్ధారణ మూల్యాంకనం

23. ఓ కోర్సు పూర్తయిన తర్వాత ఏర్పరుచుకున్న లక్ష్యాలు ఎంత వరకు నెరవేరినది తెలుసుకోవడానికి చేసే మూల్యాంకనం?

జ. సంకలన మూల్యాంకనం(సమ్మేటివ్ మూల్యాంకనం)

24. అభ్యసనంలో ఎదురయ్యే సమస్యలకు కారణాలను తెలుసుకోవడానికి తోడ్పడే మూల్యాంకనం?

జ. లోప నిర్ధారణ మూల్యాంకనం

25. ఏ మూల్యాంకనం చేయడం ద్వారా ఓ ప్రక్రియ ఫలితం లేదా విద్యార్థి సాధనపై తుది నిర్ణయం చేస్తారు?

జ. సంకలన మూల్యాంకనం

26. ఫలితం ఎంపిక, ఉన్నతస్థితి లాంటి అవసరాల్లో చేసే మూల్యాంకనం?

జ. సంకలన మూల్యాంకనం

27. సమగ్ర మూల్యాంకనం కోసం ఉపయోగించే నికషలు, పరిశీలనా విధానాలను ప్రక్షేపక పద్ధతులను ఏమంటారు?

జ. మూల్యాంకనా సాధనాలు/ మూల్యాంకన సాంకేతిక విధానాలు

28. సాధనా పరీక్షలు, ప్రజ్ఞా పరీక్షలు, సామర్థ్య పరీక్షలు ఏ సాధనాలకు ఉదాహరణ?

జ. పరిమాణాత్మక సాంకేతిక విధానాలు

29. నియతంగా ఉండి సంఖ్యాత్మక గణనలు ఇచ్చేవి?

జ. పరిమాణాత్మక సాంకేతిక విధానాలు

30. అనియతంగా ఉండి విద్యార్థిని/ పరీక్షకుని మాటల్లో వర్ణించే సాధనాలు?

జ. గుణాత్మక సాంకేతిక విధానాలు

31. అభిరుచి శోధికలు, నిర్ధారణ మాపనిలు, ప్రక్షేపక పద్ధతులు ఏ సాధనాలకు ఉదాహరణ?

జ. గుణాత్మక సాంకేతిక విధానాలు

32. పరీక్షించే సాధనం దృష్ట్యా సాధనాలు ఎన్ని రకాలుగా వర్గీకరించారు?

జ. 1) రాత పరీక్షలు 2) మౌఖిక పరీక్షలు 3) నిష్పాదన పరీక్షలు

33. లోప నిర్ధారణ పరీక్షలు, లక్ష్యాత్మక సాధనా పరీక్షలు వేటికి ఉదాహరణ?

జ. రాత పరీక్షలు

34. ప్రాక్టికల్ పరీక్షలు, డ్రాయింగ్ పరీక్ష, డ్రైవింగ్ పరీక్షలు ఏ పరీక్షలకు ఉదాహరణ?

జ. నిష్పాదన పరీక్షలు

SAKSHI

35. ప్రయోజనం దృష్ట్యా మూల్యాంకనా సాధనాలు ఎన్ని రకాలుగా వర్గీకరించారు?
జ. 5

36. బోధనా వైఖరి మాపనిలో బ్యాటరీ ఏ మూల్యాంక సాధనకు ఉదాహరణ?
జ. సహజ సామర్థ్య పరీక్షలు

37. స్వీయ వివరణ సాధనాలకు ఉదాహరణలు?
జ. ఇంటర్వ్యూలు, ప్రశ్నావళులు, అభిరుచి శోధికలు

38. పరీక్షితుని మనోభావాలను తన ప్రమేయం లేకుండా వేరే పరిస్థితిలోకి తీసుకొని వెళ్లడం ద్వారా బహిర్గతం చేసేవి?
జ. ప్రక్షేపక పద్ధతులు

39. ఏ ప్రశ్నలకు రాసిన సమాధానాన్ని విషయాత్మకంగా దాని సంపూర్ణతను గుణాన్ని విశ్లేషించాక ఆ ప్రశ్నకు మార్కులు ఇస్తారు?
జ. వ్యాసరూప ప్రశ్నలు

40. ఏ ప్రశ్నలకు సమాధానాలు రాయడంలో విద్యార్థులు స్వేచ్ఛగా పోల్చడం, వివరించడం, విశ్లేషించడంతో పాటు తమ మనసుల్లోని భావాలను విపులంగా వివరిస్తారు?
జ. వ్యాసరూప ప్రశ్నలు

41. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో విరివిగా ఉపయోగిస్తున్న పరీక్షా విధానంలో ఏ ప్రశ్నలుంటాయి?
జ. వ్యాసరూప ప్రశ్నలు

42. విద్యార్థి ఇచ్చే సమాధానాలు పరిమాణాత్మకంగా, కచ్చితత్వం పరంగా వైవిధ్యతను కలిగి ఉండడం ఏ ప్రశ్నల్లో కనిపిస్తుంది?
జ. వ్యాసరూప ప్రశ్నలు

43. విద్యార్థుల రచనాశైలి, భావాలను క్రోడీకరించి క్రమబద్ధంగా వ్యక్తీకరించే నైపుణ్యాన్ని ఊహాశక్తిని జ్ఞానాన్ని నూతన సందర్భాల్లో వినియోగించే నైపుణ్యాన్ని పరీక్షించే ప్రశ్నలు?
జ. వ్యాసరూప ప్రశ్నలు

44. ఏ ప్రశ్నల ద్వారా విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, సూక్ష్మబుద్ధి క్రమబద్ధీకరించిన ప్రస్తుతీకరణాలు అభివృద్ధి చేయవచ్చు?
జ. వ్యాసరూప ప్రశ్నలు

45. ఏ ప్రశ్నల సమాధాన పత్రాల గణనలో పూర్వపరాల ప్రభావం ఉంటుంది?

జ. వ్యాసరూప ప్రశ్నలు

46. లక్ష్యాత్మక ప్రశ్నల వల్ల ప్రయోజనాలు?

జ. – సులభంగా గణన చేయొచ్చు – అన్ని లక్ష్యాలను పరీక్షించొచ్చు

– అనేక అంశాల్లో ప్రావీణ్యత పొందడానికి సహకరిస్తుంది

– ఉన్నత లక్ష్యాలను పరీక్షించడానికి వీలుగా ఉంటుంది

47. ఏ ప్రశ్న పత్రం తయారుచేయడానికి ప్రత్యేక సామర్థ్యం అవసరం?

జ. లక్ష్యాత్మక ప్రశ్నలు

48. ఓ నికష ఏ ప్రయోజనాన్ని ఉద్దేశించి తయారు చేస్తామో ఆ ప్రయోజనంను అది మాపనం చేస్తే ఆ నికషకు ఉండే లక్షణం?

జ. ప్రామాణిక లేదా సప్రమానత (వాలిడిటీ)

49. ఓ నికష సమాధాన పత్రాన్ని ఏ ఇద్దరు పరీక్షకులు ఒకసారి లేదా ఒకే పరీక్షను వేర్వేరు సమయాల్లో రాసినప్పుడు ఒకే మార్పు వచ్చిన ఆ ప్రశ్నపత్రంకు ఉండే లక్షణం?

జ. విశ్వసనీయత(రిలియబిలిటీ)

50. విశ్వసనీయత ఉన్న పరీక్ష నిడివి ఏ అంశాలపై ఆధారపడుతుంది?

జ. – మార్కులు ఇవ్వడంలో లక్ష్యాత్మకత – పరీక్షా పత్రంలోని సూచనలు

– పరీక్షా వేగం – పరీక్ష పెట్టే విధానం

51. నికష తయారీ కంటే ముందుగా చేపట్టే చర్య?

జ. ప్రణాళికత

52. భారాత్మక పట్టికలకు అనుగుణంగా లక్ష్యాలు సాధిచే నికష లక్షణం?

జ. ప్రణాళికత

53. ఓ సమాధాన పత్రాన్ని పరీక్షకుడు గణన చేయునప్పుడు అతని వ్యక్తిగత అభిప్రాయాలు, మానసిక స్థాయి ప్రభావం లేకుండా గణన చేస్తే ఆ నికష లక్షణం?

జ. లక్ష్యాత్మకత(అబ్జెక్టివిటీ)

54. పరీక్ష పత్రంలో ఎంపిక చేసుకున్న విషయాన్ని లక్ష్యాలన్నింటిని ప్రశ్నపత్రంలో పొందుపరిచే నికష?

జ. సమగ్రతను కలిగి ఉంటుంది

55. ప్రశ్నాపత్రంలో అన్ని అంశాలున్న సమగ్రతను పరీక్షించడానికి సహాయపడేది?

జ. బ్లూప్రింట్

56. ప్రశ్నపత్రం తయారీ, పరీక్ష నిర్వహణలో గణన చేయడానికి, ఆర్థిక అంశాలను పరిగణనలోకి తీసుకుంటే ఆ నికష లక్షణం?

జ. ఆచరణాత్మకత

57. విద్యార్థికి ఓ నికషలో వచ్చిన ఫలితాల ఆధారంగా అతను ఉన్నత శ్రేణికి వెళితే ఆ పరీక్ష లక్షణం?

జ. ఉపయోగకరం

58. ఉత్తమ నికష విద్యార్థుల సాధనలో ఉత్తమ, బలహీన విద్యార్థులను వేరు పరచగల శక్తి ఉంటే ఆ నికషకుండే లక్షణం?

జ. వేరుపరిచే శక్తి

59. కొంతకాలం శిక్షణగాని అభ్యసనం గాని పూర్తయిన తర్వాత ఓ వ్యక్తి సాధించిన అంశాలను మాపనం చేయడానికి ఉపయోగించే పరీక్షను సాధన పరీక్ష అని నిర్వచించినవారు?

జ. ఎన్ ఎం డౌవినై

60. ఓ అంశంలోగాని వివిధ అంశాల్లో గాని ఓ అభ్యసనంలో పరిమాణాత్మక, గుణాత్మక అభివృద్ధిని మాపనం చేసేవి?

జ. సాధనా పరీక్షలు

61. ఉపాధ్యాయులు నిర్వహించే యూనిట్, త్రైమాసిక, అర్ధవార్షిక పరీక్షలన్ని వేటిని సూచిస్తాయి?

జ. సాధన పరీక్షలను

62. లక్ష్యాత్మక గణన కోసం ప్రశ్నాపత్రంతో పాటు వేటిని తయారుచేస్తారు?

జ. గణన సూచి(స్కోరింగ్ కీ), గణన కల్పన(మార్కింగ్ స్కీమ్)

63. విద్యార్థి సాధనతోపాటు ఉపాధ్యాయుడి బోధనా ప్రభావాన్ని కూడా మూల్యాంకనం చేసేది?

జ. సాధనా పరీక్షలు

64. ప్రశ్నపత్రం తయారీలో ఎన్ని అంశాలకు భార ప్రాముఖ్యతను ఇవ్వాలి?

జ. 4

65. లక్ష్యాల భారత్వ పట్టికలో ఏయే లక్ష్యాలను ప్రశ్నాపత్రం తయారీలో ఉపయోగించాలి?

జ. జ్ఞానం, అవగాహన, వినియోగం, నైపుణ్యం

SAKSHI

66. బ్లూప్రింట్ అనేది?

జ. ప్రశ్న పత్రంలోని లక్ష్యాలు, విషయాలు, ప్రశ్న రూపాల భార ప్రాముఖ్యతలను సూచించే పట్టిక

67. ప్రశ్నాపత్రం తయారీలో ఓ ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమించేది?

జ. బ్లూప్రింట్

68. విద్యార్థుల సాధారణ సామర్థ్యాలను తెలుసుకోవడానికి వేటిని లెక్కించడానికి ఉపయోగిస్తారు?

జ. కేంద్రీయ ప్రవృత్తిమానాలు

69. ప్రశ్న పత్రంలోని ప్రతి ప్రశ్నను మూల్యాంకనం చేయడానికి తోడ్పడేది?

జ. అంశకాఠిన్యతాసూచి, అంశవిచక్షణా సూచి

70. బ్లూప్రింట్‌లో బ్రాకెట్‌లోని సంఖ్య దేన్ని తెల్పుతుంది?

జ. మార్కులు

71. అనుసరణ మానాలుగా వేటిని పేర్కొనవచ్చు?

జ. వైషమ్యం, కకుదత

72. విద్యార్థుల స్వభావం వారి విభజనలను తెలుసుకోవడానికి వేటిని ఉపయోగిస్తారు?

జ. చరశీలతామానం

73. లక్ష్యాల భార ప్రాముఖ్యతలో జ్ఞానానికి ఎంత శాతం మార్కులు కేటాయిస్తారు?

జ. 32 శాతం

74. పరీక్షలో లక్ష్యాత్మక ప్రశ్నలకు ఎంత శాతం మార్కులు కేటాయిస్తారు?

జ. 40 శాతం

75. పరీక్షా పత్రంలో కఠినత్వ స్థాయి ప్రశ్నలకు కేటాయించాల్సిన మార్కుల శాతం?

జ. 28 శాతం